మహిళకు ఈవీఎంపై అవగాహన కల్పించి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు నల్లమోతు సిద్ధార్థ, అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి

మరింత అభివృద్ధి కోసం భాస్కర్‌రావును గెలిపించాలి

- బీఆర్ఎస్ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ, నవంబర్ 27: మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు నిరంతరం కృషి చేస్తున్నారని, మరింత అభివృద్ధి కోసం ఆయనను మరోమారు ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. సోమవారం పట్టణంలోని రామచంద్రగూడెం, భాగ్యనగర్‌కాలనీ ప్రాంతాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ తిరుమలగిరి స్వర్ణలతావజ్రంతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పట్టణ ప్రగతి, బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించారు. పట్టణంలోని ముత్తిరెడ్డికుంట హోసన్నా ప్రార్థనా మందిరంలో క్రైస్తవులను కలుసుకొన్నారు. వివిధ మిల్లుల్లో పని చేసే కార్మికులను కలిసి వారితో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని కోరారు.

ఎమ్మెల్యే భాస్కర్‌రావు సతీమణి ప్రచారం

ఎమ్మెల్యే భాస్కర్‌రావు సతీమణి నల్లమోతు జయ సోమవారం పట్టణంలోని 46వ వార్డు కలాల్‌వాడ, మెయిన్‌బజార్‌లలో కౌన్సిలర్ సలీంతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

మిర్యాలగూడ : పట్టణంలోని 7, 21వ వార్డులకు చెందిన 50 కుటుంబాలు సోమవారం బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రంలో నల్లమోతు సిద్ధార్థ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దొంతరబోయిన శ్రీనివాస్, సింగిరాల విజయ్, సైదులు, రవి, సుధాకర్, ఇక్బాల్, దేవేందర్, లతీఫ్‌లతోపాటు మరికొందరు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సందేశి అంజన్‌రాజు, నాయకులు దినేశ్, ఆవుల చినమల్లయ్య, జగదీశ్, రాంబాబు, బాలుయాదవ్ పాల్గొన్నారు.

గిరిజన మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు సతీమణి జయ

కాంగ్రెస్ వాగ్దానాలను ప్రజలు నమ్మరు

- రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్

మాట్లాడుతున్న ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ పక్కన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, నవంబర్ 27: ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు వట్టి బూటకమని, వాటిని ఎవరూ నమ్మడం లేదని రాజ్యసభ సభ్యుడు బడుగుల లిగయ్యయాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే. శివకుమార్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బూటకపు వాగ్దానాలు చేస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తుంటే.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మూడు గంటలు చాలని అనడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. 50 ఏండ్లలో జరుగని అభివృద్ధి నల్లమోతు భాస్కర్‌రావు ఎమ్మెల్యే అయిన తరువాత జరిగిందన్నారు. మిర్యాలగూడ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు. నియోజకవర్గంలో రూ.2,971 కోట్లతో అభివృద్ధి పనులు, రూ.2,526 కోట్లతో సంక్షేమ పథకాల అమలు చేసినట్లు లెక్కల ద్వారా ప్రగతి నివేదికను ప్రజలకు తెలియచేస్తున్న భాస్కర్‌రావును ఆయన అభినందించారు. రూ.600 కోట్లతో లిఫ్టులు ఏర్పాటు చేయించి టేలాండ్ భూములకు సాగునీరందించారన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలందరూ నమ్ముతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యరిర్థ స్వచ్ఛంద సంస్థ ముసుగులో నలుగురికి భోజనాలు పెడితే ప్రజలు నమ్మరన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే భాస్కర్‌రావును అత్యధిక మెజారిటీతో గెలిపించడం ద్వారా సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని కోరారు.

నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశా : ఎమ్మెల్యే భాస్కర్‌రావు

ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో లక్షన్నర మందికి రైతుబంధు సాయం అందించామని, అన్ని సంక్షేమ పథకాలు అమలు ద్వారా ప్రజల మన్ననలు పొందామన్నారు. యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌లో నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఐటీ మంత్రి కేటీఆర్ ఇచ్చిన మాట ప్రకారం మిర్యాలగూడ జిల్లా సాధించుకుంటామన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ తనను మరో మారు ఎమ్మెల్యేగా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పెద్ది శ్రీనివాస్‌గౌడ్, కుర్ర విష్ణు, మట్టపల్లి సైదులుయాదవ్, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, కంచుగట్ల లింగయ్యయాదవ్, గుండెబోయిన కోటేశ్‌యాదవ్, దారం మల్లేశ్‌యాదవ్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, చిర్ర మల్లయ్య, దారం సైదులు, భిక్షంయాదవ్, మహేశ్ పాల్గొన్నారు.

కార్మికులకు అండగా బీఆర్ఎస్

సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని రైల్వేట్రాక్ సమీపంలోని లారీ అసోసియేషన్ వద్ద లారీల యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఆయన వెంట లారీ అసోసియేషన్ అధ్యక్షుడు చాంద్ పాషా, ప్రధానకార్యదర్శి రవీంద్రరావు, కోశాధికారి రాంరెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సభ్యులు మహమూద్, మల్లారెడ్డి, నారాయణరెడ్డి, బాలకృష్ణ నాయకులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

మిర్యాలగూడ : మాడ్గులపల్లి మండలం తోపుచర్ల, సీత్యాతండా గ్రామాలకు చెందిన ఎర్రెడ్ల సతీశ్‌రెడ్డి, బాణావత్ కృష్ణ, గున్‌రెడ్డి రవీంద్రారెడ్డి, చిట్టెపు భరత్‌రెడ్డి, నారాయణరెడ్డితో పాటు మరో 30 మంది సీపీఎం, కాంగ్రెస్ పార్టీల నాయకులు సోమవారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. పార్టీలో చేరిన వారిలో కోటేశ్, పవన్, నాగేందర్, మణికంఠ, సంతోశ్, మనోజ్‌తో పాటు మరికొందరు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పోకల శ్రీవిద్యారాజు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, పార్టీ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

గులాబీ కండువాకప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నేటితో ప్రచారానికి తెర

నల్లగొండ ప్రతినిధి, నవంబర్27(నమస్తే తెలంగాణ) : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు నెలలకు పైగా హోరెత్తిన ఎన్నికల ప్రచారానికి నేటితో తెరపడనుంది. పోలింగ్ ముగిసే సమాయానికి 48 గంటల ముందు మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగియనుంది. నేడు ప్రచారానికి చివరి రోజు కావడంతో భారీ ర్యాలీలు, సభలతో నియోజకవర్గాలన్నీ సందడిగా మార నున్నాయి. నేటి సాయంత్రం తర్వాత ఆయా పార్టీల అభ్యర్థులంతా ఇక కీలకమైన పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించనున్నాయి. గత నెల 9వ తేదీన ఎన్నికల షెడ్యూల్, ఈ నెల3న నోటిఫికేషన్ వెలువడింది. దీని ప్రకారంగా ఈ నెల 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. ఈ ఎన్నికల షెడ్యూల్‌కు చాలా ముందుగానే బీఆర్ఎస్ కదనరంగానికి సిద్ధమైంది. ఆగస్టు 21న బీఆర్ఎస్ తన అభ్యర్థులను ప్రకటించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిట్టింగ్ ఎమ్మెల్యేలనే గెలుపు గుర్రాలుగా భావిస్తూ తిరిగి వారినే అభ్యర్థులుగా ఎంపిక చేసింది. దాంతో సహజంగానే ప్రచారంలోనూ కాంగ్రెస్, బీజేపీల కంటే ఎంతో ముందంజలో ఉన్నారు. ప్రతి ఊరిని, ప్రతి గడపనూ టచ్ చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సక్సెస్ అయ్యారు. ఒక్కో ఇంటిని ఐదారుసార్లకు పైగా టచ్ చేస్తూ ఓటర్లను ఆలోచింపజేశారు. జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధితో పాటు మిగిలి ఉన్న సమస్యల పరిష్కారం కూడా బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్న నమ్మకాన్ని ప్రజల్లో కలిగించడంలో సక్సెస్ అయ్యారు. స్వరాష్ట్రంలో గ్రామాల్లో వస్తున్న మార్పులు కళ్ల ముందే ఉన్నాయంటూ వీటన్నింటి గురించి ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దాంతో చాలా గ్రామాల్లో మెజార్టీ ప్రజలు బీఆర్ఎస్ ఓటు వేస్తామని బహిరంగంగానే ముందుకు వచ్చారు. ఇక ఇదేసమయంలో కొన్ని తండాల్లో, గ్రామాల్లో మూకుమ్మడిగా ప్రజలంతా బీఆర్ఎస్‌కు మాత్రమే ఓటు వేస్తామంటూ స్వచ్ఛందంగా ప్రకటనలు చేశారు. దాంతో ఆయా నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు పూర్తి సానుకూల వాతావరణం కనిపిస్తోంది. వీటిన్నింటి రీత్యా రాష్ట్రంలో అధికారంలో కేసీఆర్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని విశ్వసించేవారి సంఖ్య గననీయంగా పెరిగినట్లు రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.

కేసీఆర్ ప్రచారంతో మరింత భరోసా...

ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను బీఆర్ఎస్ అధినేత చుట్టివచ్చారు. గత నెల 16న భువనగిరి సభతో ప్రారంభమై 26న మునుగోడు, 29న కోదాడ, తుంగతుర్తి, ఆలేరు, 31న హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ, ఈ నెల 14న నాగార్జునసాగర్, 20న నకిరేకల్, నల్లగొండ, ఫైనల్‌గా 21న సూర్యాపేట ప్రజాఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. ఆయా నియోజకవర్గాల్లో చేసిన అభివృద్ధిని వివరిస్తూ రైతు వ్యతిరేక కాంగ్రెస్ విధానాలను తూర్పార పట్టారు. మళ్లీ బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే మిగిలిన పనులన్నీ పూర్తి చేసే బాధ్యత తనది చెప్పారు. దాంతో ప్రజల నుంచి కూడా సానుకూలత వ్యక్తమైంది. కేసీఆర్ పాల్గొన్న ఏ సభను చూసినా తండోపతండాలుగా జనం కదం తొక్కడంతో మరోసారి ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్‌కు తిరుగులేదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. కేటీఆర్, హరీశ్‌రావు సైతం అవసరాన్ని బట్టి పలు చోట్ల రోడ్‌షోలు నిర్వహించగా భారీ ఎత్తున యువత భాగస్వామం అయ్యింది.

విపక్ష అగ్రనేతలు సైతం..

ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ఆ పార్టీల అగ్రనేతలు సైతం జిల్లాకు వచ్చారు. నల్లగొండలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, బీజేపీ నుంచి అమిత్‌షా కూడా నల్లగొండతో పాటు సూర్యాపేట సభల్లో పాల్గొన్నారు. భువనగిరిలో కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ, హుజూర్‌నగర్‌లో బీజేపీ జాతీయఅధ్యక్షుడు జేపీ నడ్డాలు ప్రచారంలో పాల్గొన్నారు. సీపీఎం జాతీయ ప్రధానకార్యదర్శి భువనగిరి రోడ్‌షో నిర్వహించారు.

పోల్ మేనేజ్‌మెంట్‌నే కీలకం

నేటి సాయంత్రం 5గంటలతో ప్రచారం ముగియనుండడంతో అన్ని పార్టీల అభ్యర్థులు పోల్‌మేనేజ్‌మెంట్‌పైనే దృష్టి సారించనున్నాయి. ఇన్నాళ్ల ప్రచారాన్ని ఓట్ల రూపంలో మల్చుకోవడమే ఇప్పుడు కీలకంగా మారింది. నేడు, రేపు అందరూ ఇదే పనిలో ఉండనున్నారు. గురువారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అందరూ మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిందే.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

పాస్‌పోర్ట్ పోయినది

డా॥పొటు వినోద్, S/o.శ్రీనివాస్ రావు, వయస్సు:51 సం॥లు, పాస్‌పోర్టు No.A6622701 దీనితో పాటు ID కార్డు మరియు SBI, HDFC ATM కార్డులు యాదగిరిగుట్ట నుడి భువనగిరికి వెలుతుండగా మార్గమధ్యలో పోయినవి. దొరికినవారు తెలియజేయగలరు. సంప్ర॥8790275115.
NLG-

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మాల్రాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | పాటుపల్లి : 9182777638